# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 89 ప్రకాశం, ఆదివారం 28- 12 - 2025 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## ఎమ్మెల్యే కావ్య కృష్ణా రెడ్డి ను కలిసిన టిడిపి అధికార ప్రతినిధి తట్టవర్తి రమేష్



**కావలి కంచర్ల మల్లికార్జునరావు క్రైం కౌంటర్ ప్రతినిధి,**ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆశీస్సులతో నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైన తటవర్తి రమేష్ ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డినుఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదములను తెలిపారు. ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు,ఆర్యవైశ్య నాయకులు భారీగా పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమంగా చిల్లకర్ర తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు



**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,**పొన్నలూరు మండలంలోని చెరుకూరు రెవిన్యూ గ్రామం సర్వేనెంబర్ 787 లోని ప్రభుత్వ భూములలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా చిల్లకర్ర తరలిస్తున్నారనే సమాచారం మేరకు రంగప్రవేశం చేసి తహసీల్దారు కార్యాలయానికి తరలించామని తహసీల్దార్ వి. పుల్లారావు తెలిపారు. ప్రభుత్వ భూములలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా చిల్లకర్ర తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## వినియోగదారులకు మెరుగైన సేవలు.. ఇన్చార్జి ఏఈ టి. మధుబాబు



**గుడ్లూరు క్రైం కౌంటర్ ప్రతినిధి,**ఆర్డిఎస్ఎస్, సూర్య ఘార్ స్కీం , పి యం కుసమ ఎస్సీ ఎస్టీ గృహాలపై సోలార్ ప్యానెల్స్ ఫిక్సింగ్ , సెలూన్ షాప్స్,200 యూనిట్స్ అసెంప్షన్ బీపీల్ హెూల్డర్స్ క,స్మార్ట్ మీటర్స్ ఫిక్సింగ్ ఆన్ రూఫ్ టాప్ గవర్నమెంట్ ఆఫీసస్ఎస్టిఎల్ పి డబ్ల్యూ ఎస్ ఏరియర్స్ లో 30 శాతము పే చెయ్యాలి ఎస్టిఎల్ సర్వీసెస్ కి టైమర్ కంట్రోల్ ఇన్స్టాల్ త్రుస్మార్ట్ మీటర్స్ కన్స్యూమర్స్ ఫేసింగ్ ఏమైనాటైపు అఫ్ పవర్ రిలేటెడ్ కంప్లైంట్స్ డిస్కస్ %శీ% గ్రామ లైన్ మేన్ తో లోవోల్టైజ్ నివారణకు అదనపూ ట్రాన్స్ఫర్మర్స్ ను ఏర్పాటు చేయటం జరుగుతుంది. వేసవి కాలం లోపు ఆర్ డి ఎస్ ఎస్ స్కీం లో ప్రతి గ్రామాల కు త్రి ఫేస్ కరెంటు ఇవ్వడం ప్రతి వినియోగదారునికి మైరుగైన విద్యుత్తు ఇవ్వడం , పాత పోల్స్ ,పాడైన కరెంటు తీగలను మార్చుట గురించి ఇన్చార్జి ఏ ఇ టీ. మధుబాబు తెలిపారు.ప్రస్తుతం ఆర్డియస్ ఎస్ స్కీం గుడ్లురు మండలంలోఅడివిరాజుపాలెం, అమ్మవారిపాలెం , ఆర్.సి అగ్రహారంలో మొదలైందని చెప్పారు.గుడ్లురు గ్రామంలో పాత పోల్స్ మార్చడం 5 రోజులలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆయన తెలియజేశారు.

## ప్రజలు సమస్యలు నేరుగా తెలియజేయాలి !ఇంటింటికి ఎమ్మెల్యే కార్యక్రమం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైం కౌంటర్ ప్రతినిధి,**ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేస్తేనే వాటికి శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి అన్నారు. సమస్యల పరిష్కారానికే 'ఇంటింటికి ఎమ్మెల్యే %-% సమస్య మీది పరిష్కారం నాది' కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని కావలి పట్టణంలోని 40వ వార్డులో నిర్వహించిన ఎమ్మెల్యే,అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ప్రజలు అందించిన వినతులను అర్జీల రూపంలో స్వీకరించి, వాటికి సంబంధించిన సమస్యలను వెంటనే సంబంధిత శాఖాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గారికి వార్డు నాయకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ముస్లిం పెద్దలతో కలిసి దర్గాలో నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బాబు గారి ఆశీస్సులతో కావలి నియోజకవర్గం అభివృద్ధి పదంలో దూసుకుపోతుందని కోట్ల రూపాయలతో వర్కులు జరుగుతున్నాయని కావలి కనకపట్నం దిశగా అడుగులు వేస్తుందని ఎమ్మెల్యే గారు తెలిపారు. 40వ వార్డులో రూ. 65 లక్షల అభివృద్ధి పనులకు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు,వీధి దీపాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధి చేపడతామని చెప్పారు.ప్రస్తుతం పరిష్కరించాల్సిన సమస్యలు ఇంకా ఉన్నాయని పేర్కొన్న ఎమ్మెల్యే, వాటన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందించడమే తన లక్ష్యమని తెలిపారు. అదేవిధంగా,సంక్రాంతి పండుగ తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇదే 'ఇంటింటికి ఎమ్మెల్యే' కార్యక్రమాన్ని చేపడతామని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



వెల్లడించారు. గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలను కూడా నేరుగా తెలుసుకొని తక్షణమే పరిష్కార చర్యలు చేపడతామని ఆయన అన్నారు.ప్రజలతో నేరుగా మమేకమై,సమస్యలను అక్కడికక్కడే గుర్తించి పరిష్కార దిశగా అడుగులు వేయడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచిందని స్థానికులు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్,పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు,కుట్టుబోయిన బ్రహ్మానందం జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు. మంద కిరణ్ కుమార్ బీజేపీ ఒకటవ పట్టణ అధ్యక్షులు. 40వ వార్డు టిడిపి ఇంచార్జ్ షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంటరీ సెక్రెటరీ షేక్ హుస్సేన్, దర్గా ప్రెసిడెంట్ షేక్ అల్సర్,పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం ,షేక్ అలహర్,జమ్మూ శ్రీనివాసులు, మర్రిపోయిన సుధాకర్,పటాన్ కరిమునిషా,పటాన్ షకీలా, సయ్యద్ జుబేదా బేగం,సయ్యద్ ఆసిఫా, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 29న మాలకొండ హుండీల లెక్కింపు కార్యక్రమం



**వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** మండలంలోని మాలకొండలో కొలువు తీరి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం కానుకలు, మొక్కుబడులను సోమవారం ఉదయం 8,గంటలకు లెక్కింపు కార్యక్రమము జరుగుతుందని ఉప కమిషనర్ చంద్రశేఖర్ తెలిపారు. దేవాదాయ శాఖ అధికారులు పర్యవేక్షణలో భక్తులు, సేవా సమితి తదితరి అధికారుల సమక్షంలోహుండీ లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని ఆయన వివరించారు.

## గ్రామ, వార్డు సచివాలయాల ప్రక్షాళన!




**క్రైం కౌంటర్ న్యూస్ , డిసెంబర్ 27** గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది పనితీరుపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేయడంతో అధికారులు ప్రక్షాళన చేపట్టారు. ఇతర శాఖలకు డిప్యుటేషన్లను రద్దు చేశారు. ఇకపై సిబ్బంది రోజూ కార్యాలయానికి హాజరు కావాలని, ఏదైనా పని నిమిత్తం బయటకు వెళ్లాల్సి వస్తే, పై అధికారి ముందస్తు అనుమతి తప్పనిసరి అని ఆదేశాలు జారీ చేశారు. అక్కడి నుంచే యాప్‌లో హాజరు నమోదు చేయాలని చెప్పారు. ఈ నిబంధనల అమలును పర్యవేక్షించడానికి వివిధ స్థాయిల అధికారులను నియమిస్తున్నారు.

## ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ భారతదేశ ఉపాధ్యక్షులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ షేక్ మహబూబ్ వలి...



ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి. ఈ పదవి బాధ్యతలు అప్పగించిన కార్లతో మన్నేష్ తైమార్– లేథై ఎంబజేదర్ మరియు, మిచెల్ లావు పాపువనీగిగియా 2 వ సెక్రటరీ.

మరియు డాక్టర్ షేక్ మహబూబ్ వలి కి రాష్ట్రీయ అశోక అవార్డును మీనాక్షి లేఖకి మాజీ విదేశి వ్యవహారాలు మరియు సంకృతిక శాఖ భారతదేశ రాష్ట్ర మంత్రులు, ఇషికో తనూజా 2018 టూరిజం మిస్ యూనివర్స్ మరియు భారత దేశ ప్రముఖ రెస్లార్ నర్సింగ్ సింగ్ ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం న్యూఢిల్లీ లోని ప్రముఖ అశోక హెూటల్ లో జరిగింది. డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారు అందుకున్న 110 వ అవార్డు.

## మళ్లీ పెరిగిన టమాట ధరలు

అనంతపురం జిల్లాలో టమోటా ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో వారం రోజులుగా కిలో గరిష్ఠ ధర రూ. 40కిపైనే పలుకుతోంది. శుక్రవారం గరిష్ఠ ధర రూ. 46కు చేరింది. దిగుబడులు తగ్గిపోవడమే ధరల పెరుగుదలకు కారణమని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. జిల్లా నుంచి ఎగుమతి అయ్యే ప్రాంతాల్లోనూ టమోటా దిగుబడులు తక్కువగా ఉండటంతో ప్రస్తుతం మంచి ధర పలుకుతున్నట్లు తెలుస్తోంది.



# స్వచ్ఛ ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి




**,కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైం కౌంటర్ ప్రతినిధి,** మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ ప్రచార రథాన్ని ఎం ఎల్ ఏ కావ్య కృష్ణారెడ్డికావలిటి పట్టణంలోని 40వ వార్డులో శనివారం ప్రారంభించారు. అధికారులు, పార్టీ నాయకులతో కలిసి ప్రచార రథానికి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధిలో పారిశుద్ధ్యం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకునే బాధ్యత తీసుకోవాలని, స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ స్వచ్ఛ ప్రచార రథం లక్ష్యమని తెలిపారు. స్వచ్ఛ ప్రచార రథం ద్వారా చెత్త వేర్పాటు, తడి-పొడి చెత్త నిర్వహణ, పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని అధికారులు వివరించారు. ప్రతి వార్డులో ఈ ప్రచార రథం తిరుగుతూ స్వచ్ఛత సందేశాన్ని ప్రజలకు చేరవేస్తుందని తెలిపారు. కావలి పట్టణాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పట్టణంగా తీర్చిదిద్దడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు. మున్సిపాలిటీ చేపడుతున్న స్వచ్ఛ కార్యక్రమాలకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. స్వచ్ఛ ప్రచార రథం ప్రారంభంతో కావలి పట్టణంలో పారిశుద్ధ్యంపై మరింత అవగాహన పెరిగి, స్వచ్ఛత ఉద్యమానికి నూతన ఊపునిచ్చినట్టుగా స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ అధికారులు, సచివాలయం సిబ్బంది,పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# గ్రామసభలు

**లింగసముద్రం క్రైం కౌంటర్ ప్రతినిధి,** మండలంలోని తిమ్మారెడ్డి పాలెం, గంగపాలెం గ్రామం లో 3 వ విడత రీసర్వే గ్రామసభ లుశనివారం జరిగింది. గ్రామంలో రైతులు ప్రజలతో సచివాలయంలో గ్రామ సభ ను ఏర్పాటు చేసి రైతులు మీకు ఇచ్చిన అవకాశం ఉపయెగించు కొని మీ పొలాలు సక్రమంగా ఉన్నాయో లేదో అందుబాటులో ఉండి సర్వే చేయించూకోవలసినదిగా తెలియ జేశారు. ఈగ్రామ సభలో మండల సర్వేయర్ రమేష్ బాబు మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎం .రమణయ్య, గ్రామ రెవిన్యూ అధికారి హుస్సేన్, సర్వేయర్ సాయి, శివ,, నాయకులు నాగిరెడ్డి, మాల్యాద్రి రెడ్డి, అత్తంటి రంగయ్య, ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి శ్రీకారం చుట్టనున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** పట్టణం 32వ వార్డులో లతా థియేటర్ పరిసర ప్రాంతాల్లోని రోడ్లను ఎం ఎల్ ఏ కావ్య కృష్ణారెడ్డి అధికారులు, పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్ల ప్రస్తుత పరిస్థితిని ఆయన పరిశీలించారు. త్వరలోనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా కలుగోల శాంభవి దేవి దేవస్థానం నుంచి లతా థియేటర్ వరకు 60 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు సమీకరణ జరుగుతోందని ఆయన వెల్లడించారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే, ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గి, రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కావలి పట్టణ అభివృద్ధిలో రోడ్లు శ్రీకారం చుట్టామని ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు అందించడమే తన ప్రధాన లక్ష్యమని, అందులో భాగంగానే ఈ ప్రధాన రహదారి అభివృద్ధి ప్రతిపాదన తీసుకొచ్చామని పేర్కొన్నారు. అధికారులతో కలిసి రోడ్డు విస్తరణకు అవసరమైన సాంకేతిక అంశాలు, అంచనా వ్యయంపై చర్చించిన ఆయనత్వరలో పనులు ప్రారంభించే దిశగా శ్రీకారం చుట్టబోతున్నామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పాదయాత్ర..అభినందించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**,కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైం కౌంటర్ ప్రతినిధి ,** మొక్కు తీర్చుకోవాలనే భక్తి భావంతో కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి పాదయాత్రగా వెళ్తున్న తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ ఉపాధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, పసుపులేటి బాబురావు,వారి మిత్ర బృందాన్ని ఎం ఎల్ ఏ కావ్య కృష్ణారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తి శ్రద్ధలతో చేపట్టిన ఈ పాదయాత్ర విజయవంతంగా, సురక్షితంగా కొనసాగాలని ఆకాంక్షించారు. శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో వారి మొక్కు నెరవేరాలని, యాత్ర ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా పూర్తవాలని కోరుకున్నారు. భక్తి, ఆధ్యాత్మిక భావాలు సమాజంలో సానుకూల శక్తిని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.

# పశువులకు మెరుగైన వైద్య సేవలు





**వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** ఏరియా పశు వైద్యాశాలలో నెలవారి సమీక్షా సమా వేశానికి కందుకూరు ఉప సంచాలకులు డా జి. శ్రీధరరావు పాల్గొని పశు సంవర్ధకశాఖ లో ప్రస్తుతం అన్నీ రకాల టీకాలు రైతు సేవా కేంద్రం, పశు వైద్య శాలలో అందుబాటులో ఉన్నాయని ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారత వీర్యం వినియోగం వలన కలిగే ప్రయోజనం తెలిజేశారు ఒక వీర్య నాలిక ప్రభుత్వం 150రూపాయలకే పంపిణీ చేస్తుందని ఇంజక్షన్ ద్వారా పుట్టే దూడలు మేలైన జాతి లక్షణాలు, పాల సార ఇచ్చే దూడలు పుడతాయని కావున రైతులకు అవగాయన కలిపించాలని సిబ్బందికి తెలియజేసారు

. వలేటివారిపాలెం ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా ఎంతోటి. చెన్నకేశవులు మాట్లాడుతూ డిపార్ట్మెంట్ నిర్దేశించిన అన్నీ లక్షాలను త్వరతగతిన పూర్తి చేయాలని పశు సంవర్ధక శాఖ సహాయకులను తెలిపారు జనవరి 17తేదీ నుండి వి వి పాలెం, లింగసముద్రం మండలలో ఆవులు, గేదలు, గొర్రెలు, మేకలలో ఉచితముగా నులి పురుగుల మందులు పంపిణీ జరుగుతుంది కావున పశు పోషకులు, సన్న జీవాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు

. పోకూరు పశు వైద్యులు డా సుదర్శి సుధాకర్ మాట్లాడుతూ గొర్రెలు, మేకలలో వచ్చే పారుడు రోగము, చిటుక రోగము వ్యాధి లక్షణాలు టీకాలు ప్రాముఖ్యత తెలియజేసారు

కోవూరు పశు వైద్యులు డా వై. శ్రీకాంత్ డిపార్ట్మెంట్ లో జరిగే ప్రతి పని ఎప్పటికప్పుడు ఆన్లైన్ చెయ్యాలని తెలియజేసారు ఈకార్యక్రమంలో చిన్నపావని పశు వైద్యులు డా సుబ్రహ్మణ్యం, మొగిలిచర్ల గ్రామీన పశు వైద్య కేంద్రం జె వి వో వి. రమణయ్య, రెండు మండలాల పశు సంవర్ధక శాఖ సహాయకులు పాల్గొన్నారు.

# టిడిపి బలోపేతానికి కృషి చేయాలి..

## కుప్పం ఇన్చార్జి కంచర్ల శ్రీకాంత్



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కుప్పం నియోజకవర్గం, రామకుప్పం మండలంలో తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుప్పంనియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ హాజరై తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కుప్పం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలపడుతూ వచ్చిందని రానున్న రోజుల్లో మరింత కష్టపడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కులక్ష మెజార్టీయే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని పిలుపునివ్వడం జరిగింది. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు క్లుప్తంగా వివరించి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపు ఇచ్చారు . కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై సుమారు 25 కుటుంబాలు వైసిపి ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీటీడీ బోర్డునంబర్ శాంతారామ్ గారు,రామకుప్పం మండలతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకటరమణ మాజీ పార్టీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్ ,రాష్ట్ర డైరెక్టర్స్,రెస్కో డైరెక్టర్స్ , ఏఎంసిడైరెక్టర్స్ క్లస్టర్ ఇంఛార్జీలు,యూనిట్ ఇంఛార్జీలు, తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్స్.. ఒక చిన్న మొక్కనుంచి పెద్ద వృక్షంగా మారింది

**క్రైం కౌంటర్ న్యూస్ , డిసెంబర్ 27** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్స్ వార్షికోత్సవ వేడుకలో మాట్లాడుతూ ఈ సంస్థకే చెందిన ప్రయాణం ఎంత గొప్పగా మారిందో వివరంగా చెప్పుకున్నారు. ఆరోజు ఈ విద్యాసంస్థను 131 మంది విద్యార్థులతో ప్రారంభించామని ఆదివారం ఆయన గుర్తుచేశారు, అయితే ఇప్పుడు వేలాది మంది పిల్లలు ఇక్కడ చదువుకుంటున్నారని గర్వంగా తెలియజేశారు. చంద్రబాబు అన్నారు, హెరిటేజ్ ఫుడ్స్ ను 1993లో ప్రారంభించిన తర్వాత ఆయన ఎన్టీఆర్ ట్రస్టుని స్థాపించామని, అప్పుడు ఇది చాలా చిన్నగా మొదలయ్యిందని గుర్తుచేశారు. అప్పటి గండిపేట ప్రాంతం గురించి మాట్లాడుతూ, మొదట ఇది తెలుగుదేశం పార్టీ హెడ్ ఆఫీస్గా ఉపయోగపడిందని, తరువాత రాజకీయ నేతలకు శిక్షణ కేంద్రంగా ఉపయోగపడిందని చెప్పారు. ఇప్పుడు ఇదే స్థలం యువ విద్యార్థుల శిక్షణ కేంద్రంగా మారిందని చెప్పారు. గండిపేటలోని ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్స్ ఇనిస్టిట్యూషన్స్ వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న వారు, ప్రస్తుతం చదువుతున్న తరగతి గదులలోనే ఒకప్పుడు రాజకీయ శిక్షణ చోటుచేసుకున్నదని చర్చించారు. పది ఎకరాల క్యాంపస్ మొదట ఒక చిన్న మొక్కలా కనిపించిందని, ఇప్పుడు భారీ వృక్షంలా ఎదిగిపోయిందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆయన తన సతీమణి భువనేశ్వరి ఈ సంస్థను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. అలాగే ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత శ్రేణుల్లో నిలబడ్డారని,



కొందరు గ్రూప్-1 పరీక్షలు పరిగణనీయంగా పాస్ అయ్యారని, మరికొంతమంది దేశంలోని ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు పొందినప్పుడు కూడా గర్వంగా ఉందని చెప్పారు. చంద్రబాబు అన్నారు, 1995లో ఆయన మొదటిసారి ముఖ్యమంత్రి అయ్యాక ఒక ఇంజనీరింగ్ కాలేజ్తో ఈ సంస్థను ప్రారంభించామని, అయితే ఇప్పుడు ఇదిలో వందల కాలేజ్లు ఉన్నాయని చెప్పారు. దేశమంతటా చాలా మంది విద్యార్థులు హైదరాబాద్లోని ఈ క్యాంపస్కు వచ్చి చదువుకుంటున్నారని ఆయన ప్రత్యేకంగా పేర్కొన్నారు.

# భార్య భువనేశ్వరిపై చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు

**క్రైం కౌంటర్ న్యూస్ , డిసెంబర్ 27** ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవ వేడుకలు శనివారం (డిసెంబర్ 27) గండిపేటలో ఘనంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'విద్యార్థులందరికీ అభినందనలు. ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ వార్షిక ఉత్సవాల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. విద్యార్థులకు అధ్యాపకులకు నిర్వాహకులకు అందరికీ అభినందనలు, కృతజ్ఞతలు. గండిపేటకు వస్తే నాకు చాలా జ్ఞాపకాల గుర్తుకొస్తాయి. గండిపేట ఒకప్పుడు రాజకీయ కేంద్రం పార్టీ హెడ్ క్వార్టర్స్. ఎన్టీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఈ హెడ్ క్వార్టర్స్ లో పనిచేసిన తర్వాత, నేను కూడా కొన్ని రోజులు ఇక్కడ పని చేశాను. ఒకప్పుడు రాజకీయ నాయకులకు శిక్షణ ఇచ్చిన కేంద్రం ఇది. ఇప్పుడు చిన్నారులందరికి శిక్షణ ఇచ్చే కేంద్రం. ఇక్కడ చాలా శిక్షణ కేంద్రాలు పెట్టాం ఇప్పుడు మీరు చదువుకుంటున్న తరగతులన్నీ అప్పుడు రాజకీయ నాయకులకు శిక్షణ తరగతులు'

'1997 ఫిబ్రవరి 15న ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేశాం. 2005 జూన్ 23న ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూటూషన్స్ ప్రారంభించాం. కొన్ని కారణాలవల్ల పేరెంట్స్ చనిపోయి, పిల్లలు అనాథలు అయిపోతే ఆ పిల్లలకు పెద్దదిక్కుగా ఉండాలి వారికి ఏ లోటు లేకుండా చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఇక్కడ బ్రహ్మాండమైన బిల్డింగులు నిర్మించుకున్నాం. ఆరోజు చిన్న మొక్క ఈరోజు మహా వృక్షం అయింది. నేను చేసింది ఒక ఎత్తు, భువనేశ్వరి గారు చేసింది మరో ఎత్తు. భువనేశ్వరి గారిని అభినందించాలి. మొదట జూనియర్ కాలేజ్ పెట్టారు. తర్వాత డిగ్రీ కాలేజ్ పెట్టారు. దీనిని సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఘనత భువనేశ్వరి గారిది. గ్రూప్ వన్ పరీక్షల్లో ఇక్కడ ఉండే నలుగురు పాసయ్యారు, ముగ్గురు జూనియర్ సివిల్ జడ్జిలుగా ఎంపికయ్యారు. ఐఐఎం ట్రిబుల్ ఐటీ, ఐఐటీలో 29 మందికి సీట్లు వచ్చాయి. ఈ సీట్లు వచ్చిన ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా'

'నేను మొట్ట మొదటిసారిగా ముఖ్యమంత్రి అయిన తర్వాత హైదరాబాదులో ఐటీ ప్రారంభించాం. హైటెక్ సిటీ తో ప్రారంభమైంది. ఒక ఇంజనీరింగ్ కాలేజ్ తో ప్రారంభమై 9 ఏళ్లలో 300 ఇంజినీరింగ్ కాలేజీలు వచ్చాయి. ప్రపంచంలో ఎవ్వరు చదువుకోవాలన్నా హైదరాబాద్ కి వచ్చే పరిస్థితి వచ్చిందంటే అది ఆరోజు చూపించిన చొరవ. రాజకీయాల్లో ఉండే మేము నీతి నిజాయితీగా ఉండాలి గౌరవప్రదంగా ఉండాలంటే కుటుంబానికి వ్యాపారం ద్వారా వ్యవసాయం ద్వారా ఆదాయం రావాలి తప్ప రాజకీయాలపై ఆధార ఆధార పడకూడదని ఆరోజు హెరిటేజ్ ఫుడ్స్ పెట్టాం. పిల్లలందరికీ ఒక విజన్ ఉండాలి. నేను కాలేజీల్లో ఉన్నప్పుడే రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నాను. కాలేజీ యూనివర్సిటీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేశాను. ఎమ్మెల్యేగా గెలిచి రెండు సంవత్సరాల్లో మంత్రి అయ్యాను. అక్కడి నుంచి చరిత్ర అంతా మీ అందరికీ తెలుసు. ఇప్పుడు నాలుగో సారి ముఖ్యమంత్రిగా ఉన్నాను. ఎన్నిసార్లుగా ఎన్నిసార్లు ముఖ్యమంత్రిగా ఉన్నానని కంటే నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏం జరిగిందనేది చాలా ముఖ్యం. నేను ఎమ్మెల్యే అయిన తర్వాత రెండు సంవత్సరాల్లో మినిస్టర్ అయ్యాను. అప్పుడు లోకేష్ చిన్న పిల్లాడు హెరిటేజ్ పనులు చూసుకోమని భువనేశ్వరి గారికి చెప్పాను. తను కొంత అయిష్టంగానే ఒప్పుకున్నారు. ఆ తర్వాత నేను హెరిటేజ్ ని పట్టించుకోలేదు. సమర్థవంతంగా పనిచేసే హెరిటేజ్ వ్యవస్థని కంపెనీని బ్రహ్మాండంగా నడిపించిన వ్యక్తి భువనేశ్వరి గారు. పట్టుదల ఎలా వస్తుందని అనేదానికి ఇది ఒక ఉదాహరణ' 'ప్రపంచంలో ఎన్ని టెక్నాలజీలు ఉన్నాయో వాటిని చిరునామాగా ఆంధ్రప్రదేశ్ ని తయారు చేయాలని నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీకి వెళ్లాను. భువనేశ్వరికి వాళ్ళ నాన్నగారు లాగా పట్టుదల మొండితనం ఉంది. ఏదైనా పట్టుకుంటే సమర్థవంతంగా విజయవంతంగా చేస్తారు. భువనేశ్వరి గారి విషయంలో నేను గర్వపడుతున్నాను. లండన్ లో రెండు ప్రతిష్టాత్మక అవార్డులు వచ్చాయి. తనలో ఎప్పుడూ ఇంకా ఏదో చేయాలనే తపన ఆలోచన ఉంటుంది. రానున్న రోజుల్లో ఈ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ ని వన్ అఫ్ ద బెస్ట్ ఎక్స్ లెన్స్ ఇన్స్టిట్యూట్ గా తయారు చేసే బాధ్యత కూడా భువనేశ్వరి తీసుకుంటున్నారు. ఇక్కడ చదివి శిక్షణ పొందిన వందమందికి పైగా విద్యార్థులు ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చదువుతున్నారు ఇక్కడి నుంచి జడ్జిలోస్తున్నారు దానికి నేను గర్వపడుతున్నాను'

'ఎన్టీ రామారావు గారు సమాజంలో సమానత్వం కోసం విద్యా సామాజిక న్యాయం వీటన్నిటి కోసం పోరాడిన వ్యక్తి దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా ట్రస్ట్ పెట్టి చదువు చెప్పిన దాఖలాలు లేవు. అలాంటి ఏకైక సంస్థ ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్. అనేక అనేక రకమైన ఆరోగ్య సేవలు అందిస్తున్నాం. పది లక్షల మందికి రక్తదానం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా జరిగింది. తలసేమియా బాధిత చిన్నారులకు ఉచిత రక్త మార్పిడి చేయడమే కాకుండా దీనికోసం ఒక ర్యాలీ కూడా పెట్టి సంఘీభావం తెలపడం జరిగింది. సంజీవిని క్లినిక్ ద్వారా 22 లక్షల మందికి 23 కోట్ల రూపాయలు డబ్బులు ఖర్చు చేసి ఆరోగ్య సేవలు అందించారు. కోవిడ్ సమయంలో మూడు ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేసి కోటి రూపాయలు ఆర్థిక సాయం చేశారు. వరదలు వచ్చినా తుఫానులు వచ్చిన ప్రకృతి విపత్తుల్లో 22 లక్షల మందికి సహాయం చేశారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా నాలుగు లక్షల 80 వేల మందికి స్వచ్ఛమైన నీరు అందిస్తున్నారు. మొన్ననే ఒక మారుమర గిరిజన ప్రాంతంలో 1600 మందికి




వైద్య సేవలు అందించి వచ్చారు'

'1995లోనే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అడాప్ట్ చేసుకున్నాం. ఈరోజు భారత ఆర్థిక వ్యవస్థని మార్చేసే పరిస్థితి వచ్చింది హైయెస్ట్ పెర్ క్యాపిట ఇన్కమ్ కి చిరునామా ఒక తెలుగు వాడు కావడం నాకెంతో సంతోషంగా ఉంది. అందరూ మోడరన్ టెక్నాలజీ అలవాటు చేసుకోవాలి గ్లోబల్ నాలెడ్జ్ ని అధ్యయనం చేసుకోవాలి. మన విలువల్ని మనం కాపాడుకుంటూ నాలెడ్జ్ ఎకానమీలో ముందుకు పోవాలి. అలా చేస్తే మనం అనుకున్నది సాధించలేనిది ప్రపంచంలో ఏదీ లేదు. జీవితాలు గొప్ప గా మారాలంటే విలువైన ఆయుధం చదువు. ఇది మనం చేయగలిగితే సంపద ఆటోమేటిక్ గా సృష్టించవచ్చు. భువనేశ్వరి ఈ ఇన్స్టిట్యూట్ ని నెక్స్ట్ లెవెల్ కి తీసుకువెళ్లడానికి ప్రణాళికలు చేస్తున్నారు. మేనేజ్మెంట్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. దేశం మెచ్చే విధంగా హైదరాబాదులో వన్ ఆఫ్ ది బెస్ట్ ఇన్స్టిట్యూట్ ఇన్స్టిట్యూట్ ని తయారు చేసే బాధ్యత మీరు తీసుకోండి. ఇది సాధ్యం అవుతుంది'

'విద్యార్థుల పైనే నా ఆశలు. 2047 వికసిత్ భారత్ మనం తయారు చేసుకోబోతున్నాం. మనది నాలుగో పెద్ద ఆర్థిక వ్యవస్థ. రెండు మూడు సంవత్సరాల్లో మూడో ఆర్థిక వ్యవస్థగా తయారవుతాం. 2038కి రెండో ఆర్థిక వ్యవస్థగా మారుతాం. 47 కి ప్రపంచంలోనే నెంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా కావడమే కాకుండా భారతీయులు ప్రపంచంలోనే నెంబర్ వన్ గా ఉండే అవకాశం ఉంది. పిల్లలు ఇప్పటినుంచే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది. మీరు ఒక విజన్ పెట్టుకోండి. దానికోసం పనిచేయండి. ఇక్కడున్న పిల్లల భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా చేయడానికి నేను కూడా అన్ని రకాలుగా సహకరిస్తారని హామీ ఇస్తున్నాను. విజన్ 2020ని 2010లో రిలీజ్ చేశాం, ఈరోజు ఆ విజన్ కంటే బెటర్ గా హైదరాబాద్ తయారయింది. ఇప్పుడు 2047 విజన్ తో ముందుకు వెళ్తున్నాం. ఆనాటికి భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలు నెంబర్ వన్ గా ఉండాలని నా ఆకాంక్ష. తప్పకుండా జరుగుతుంది. అది జరగాలంటే ఈ పిల్లలే దానికి సాధకులు. ఈ విద్యాసంస్థలు చదివిన ప్రతి ఒక్కరూ మీకు ప్రత్యేకమైన గుర్తింపు తీసుకొచ్చి ఎన్టీఆర్ ట్రస్ట్ యొక్క బ్రాండ్ పెరగాలి. చాలామంది ఇక్కడ చదువుకున్నాం. ఇది లాభాపేక్షతో పెట్టిన విద్యా సంస్థ కాదు. మానవ వనరులు తయారు చేయడానికి పెట్టిన సంస్థ. ఇక్కడ చదువుకున్న వాళ్ళు తిరిగి రండి, మీ జూనియర్స్ లో స్ఫూర్తినింపండి. మీ సక్సెస్ స్టోరీ చెప్పండి. మీకు తోచిన విధంగా వారిని కూడా పైకి తీసుకోవడానికి ప్రయత్నించండి. మేనేజ్మెంట్ చాలా అద్భుతంగా పనిచేస్తున్నారు. ఇంకా చేయాలని కోరుతున్నాను. నాలెడ్జ్ ఎవరి సొత్తు కాదు. తెలివైనవారు నేర్చుకునే అవకాశం ఉంటుంది. ఇది ఒక అద్భుతమైన వేడుక. ఇక్కడికి వచ్చిన తర్వాత నాకు పాత రోజులన్నీ గుర్తొచ్చాయి. భువనేశ్వరి గారిని మేనేజ్మెంట్ ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. విద్యార్థులు అందరికీ అభినందనలు' అని చంద్రబాబు పేర్కొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, వేదికపై ఉన్న పెద్దలకు, అతిథులకు, పేరెంట్స్ కి, స్టూడెంట్స్ కి అందరికీ ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ యాన్యువల్ డే కి స్వాగతం. ఎన్టీఆర్ ట్రస్ట్ విజనరీ నందమూరి తారక రామారావు గారి ఆశయాలతో ముందుకు వెళుతుంది. మానవసేవే మాధవ సేవ ఎన్టీఆర్ ట్రస్ట్ నినాదం. మేము ఎన్నో సేవా కార్యక్రమాల్ని చేస్తున్నాం. ఆరోగ్య శిబిరాలు ద్వారా లక్షలాది మందికి వైద్య సేవలు అందిస్తున్నాం. మహిళల కోసం స్త్రీ శక్తి కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళుతున్నాం. తలసెమియా కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. డిజాస్టర్ మ్యానేజిమెంట్ లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడూ ముందడుగులో ఉంటుంది. అలాగే స్కిల్ డెవలప్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పిస్తోంది. ఎన్టీఆర్ సుజల కార్యక్రమం ద్వారా సురక్షిత మంచినీరుని అందిస్తున్నాం. మా విద్యార్థులు అందరూ కూడా చదువుల్లో ఆటల్లో రీసెర్చ్ లో టెక్నాలజీలో కమ్యూనిటీ సర్వీస్ లో ముందంజలో ఉన్నారు. ఇక్కడ ప్రతి విద్యార్థి మాకు ఎంతో ప్రత్యేకం. కొందరు నాలెడ్జ్ తో ఇంకొందరు క్రియేటివిటీ తో, నాయకత్వ లక్షణాలతో రాణిస్తున్నారు. మా విద్యార్థులని అద్భుతంగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు ధన్యవాదాలు. ఈ ఏడాది ఎంతో అద్భుతంగా గడిచింది. విద్యార్థులందరికీ నా అభినందనలు. విద్యార్థి విద్యార్థుల జీవితాలు అద్భుతంగా వెలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# ఆశ వర్కర్ల పెండింగ్ బిల్లులు: ప్రభుత్వం వెంటనే చెల్లించాలి




**క్రైం కౌంటర్ న్యూస్ , డిసెంబర్ 27** ఆశ వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న లెప్రసీ, ఎండిఏ సర్వే బిల్లులు వెంటనే చెల్లించాలి అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. నస్పూర్‌లోని కలెక్టరేట్ ఎదుట శనివారం, ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కుమార్ దీపక్‌కు అందించారు. ధర్నా ప్రారంభానికి ముందుగా, ర్యాలీగా జాతీయ రహదారి నుంచి కలెక్టరేట్ వరకు వచ్చిన వారిని ప్రధాన ద్వారం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంలో దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, "చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న లెప్రసీ, ఎండిఏ సర్వే బిల్లులు చెల్లింపులో ఆలస్యం అవుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లను పారితోషిక రకంలో సరైన వేతనం లేకుండా కష్టపెడుతున్నాయి. సమస్యలను పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో ఆందోళన మరింత ఉద్రిక్తం అవుతుంది" అన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సమ్మక్క, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శోభ, నాయకులు విజయలక్ష్మి, నాగుబాయి, పద్మ, అలాగే సీఐటీయూ నాయకులు ప్రకాష్, వెంకట స్వామి, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఏఎస్ అవ్వమన్నా ప్రజాసేవకే ప్రాధాన్యతనిచ్చానన్న చంద్రబాబు



**క్రైం కౌంటర్ న్యూస్ , డిసెంబర్ 27** ఐఏఎస్ అధికారి కావాలని సూచించారని, కానీ తాను ప్రజాసేవకే ప్రాధాన్యతనిచ్చి రాజకీయాల వైపు అడుగులు వేశానని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. యూనివర్సిటీ నుంచే ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచానని, అనతికాలంలోనే మంత్రిగా, ఆ తర్వాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టానని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు నాలుగోసారి సీఎంగా సేవ చేసే అవకాశం లభించిందని తెలిపారు. హైదరాబాద్ గండిపేటలోని ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవ వేడుకల్లో శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా తన సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరిపై ఆయన ప్రశంసలు కురిపించారు. తాను రాజకీయాల్లో తీరిక లేకుండా ఉన్న సమయంలో, అయిష్టంగానే హెరిటేజ్ బాధ్యతలు స్వీకరించిన భువనేశ్వరి, తన పట్టుదలతో ఆ సంస్థను అద్భుతంగా అభివృద్ధి చేశారని కొనియాడారు. నేను ఇప్పటికీ కాగితం చూసి ప్రసంగిస్తుంటే, భువనేశ్వరి ట్యాబ్ చూసి మాట్లాడుతున్నారు. నేను టెక్నాలజీ గురించి చెబుతుంటాను, ఆమె టెక్నాలజీని ఆచరణలో పెట్టి వినియోగిస్తున్నారు. మామగారు ఎన్టీఆర్ మాదిరిగానే భువనేశ్వరికి పట్టుదల, మొండితనం ఉన్నాయి. ఏదైనా పని మొదలుపెడితే పూర్తిచేసే వరకు వదలరు అని అన్నారు. భార్యగా, తల్లిగా, వ్యాపారవేత్తగా, ట్రస్టీగా బహుముఖ పాత్రలను సమర్థవంతంగా పోషిస్తున్నారని అభినందించారు. హెరిటేజ్ సంస్థను అద్భుతంగా నడిపిస్తున్నందుకు లండన్‌లోని 'ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్' సంస్థ భువనేశ్వరికి గోల్డెన్ పీకాక్ అవార్డుతో పాటు వ్యక్తిగత పురస్కారాన్ని కూడా అందించిందని గుర్తు చేశారు. అంతకుముందు, గండిపేట ప్రాంగణానికి విచ్చేసిన చంద్రబాబు దంపతులకు ఎన్టీఆర్ విద్యా సంస్థల విద్యార్థులు గౌరవ వందనం సమర్పించారు. ప్రాంగణంలో కలియతిరుగుతూ పాత స్మృతులను నెమరువేసుకున్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవాలను ప్రారంభించిన అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ, చదువు ఎంత ముఖ్యమో, విలువలు అంతకంటే ముఖ్యమని విద్యార్థులకు హితవు పలికారు. లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి. నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవడంపై దృష్టి సారించాలి. విద్యతోనే పేదరికాన్ని జయించవచ్చు, అప్పుడు సంపద దానంతట అదే వస్తుంది" అని అన్నారు. తెలుగుదేశం పార్టీ కోసం ప్రాణత్యాగం చేసిన కార్యకర్తల పిల్లలకు ఈ విద్యా సంస్థల ద్వారా విద్యను అందిస్తున్నామని తెలిపారు.

# ఏపీలో లింక్ డాక్యుమెంట్లు లేకుండానే లోన్లు.. మంత్రి ప్రకటన



**క్రైం కౌంటర్ న్యూస్ , డిసెంబర్ 27** అమరావతి రైతులకు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శుభవార్త వినిపించారు. అమరావతి రాజధాని కోసం ప్రభుత్వానికి భూములు అప్పగించిన రైతులకు లింక్ డాక్యుమెంట్లు లేకుండానే రుణాలు పొందే అవకాశం కల్పించినట్లు తెలిపారు. అమరావతి నిర్మాణం కోసం ప్రభుత్వానికి భూములిచ్చిన రైతులకు 30 సంవత్సరాల పాటు.. లింక్ డాక్యుమెంట్‌లు అడగకుండానే లోన్లు ఇచ్చేందుకు బ్యాంకులు అంగీకరించినట్లు పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. రైతులకు ప్రభుత్వం అందించే రిటర్నబుల్ ప్లాట్లకు సంబంధించి.. సీఆర్‌డీఏ ఇచ్చే పత్రాల ఆధారంగానే వారికి లోన్లు ఇచ్చేందుకు బ్యాంకర్లు ఒప్పుకున్నట్లు పెమ్మసాని వెల్లడించారు. రాజధాని రైతుల సమస్యల పరిష్కారం కోసం ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ.. శనివారం రోజున సీఆర్‌డీఏ కార్యాలయంలో సమావేశమైంది. ఈ భేటీలో పలు అంశాలపై చర్చించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్.. సమావేశంలో చర్చించిన అంశాలను వివరించారు. జరీబు భూములకు సంబంధించి సర్వేను పూర్తి చేశామని.. కమిటీ అందించే నివేదిక ఆధారంగా జరీబు భూముల రైతులకు న్యాయం చేస్తామని పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. అమరావతి నిర్మాణ పనుల్లో స్థానికులకు పది వేల మందికి ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. అసైన్డ్ భూముల సమస్యలను పరిష్కరిస్తామని.. లంక భూములకు సంబంధించి 277 మంది రిజిస్ట్రేషన్ కోసం నమోదు చేసుకోవాల్సి ఉందన్నారు. వారందరూ త్వరగా నమోదు చేసుకోవాలని కేంద్ర మంత్రి పెమ్మసాని కోరారు. కౌలు రైతులకు లోన్లు మరోవైపు కౌలు రైతులకు ప్రైవేట్ బ్యాంకులు కూడా రుణాలు అందించాలని పెమ్మసాని చంద్రశేఖర్ సూచించారు. శుక్రవారం బ్యాంకర్ల కమిటీ సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రి.. కౌలు రైతులకు ప్రభుత్వ రంగ బ్యాంకుల తరహాలోనే ప్రైవేట్ బ్యాంకులు కూడా లోన్లు ఇవ్వాలని అన్నారు. మరోవైపు శంకర్ విలాస్ ఆర్వోబీ నిర్మాణం కోసం భూసేకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకోసం కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. మరోవైపు వ్యాపారులు కోరిన విధంగా ఐకానిక్ వంతెన సాధ్యపడకపోవచ్చని.. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఐకానిక్ వంతెనతో వ్యాపారులు మరింత నష్టపోతారని అభిప్రాయపడ్డారు.

# సినిమా



## 'అందుకే పెళ్లి చేసుకోలేదు'..

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ నటించిన సినిమా ది రాజా సాబ్. మారుతి తెరకెక్కించిన ఈ కామెడీ హారర్ థ్రిల్లర్ లో మాళవికా మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లు గా నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ నటుడు సంజయ్ దత్ తో పాటు చాలా మంది స్టార్స్ ఈ మూవీలో భాగమయ్యారు. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జనవరి 9వ తేదీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్లలో భాగంగా శనివారం (డిసెంబర్ 27) హైదరాబాద్ లో ప్రీ రిలీజ్ వేడుకను గ్రాండ్ గా నిర్వహించారు. హీరో ప్రభాస్ తో పాటు చిత్ర బృందమంతా ఈ వేడుకకు హాజరైంది. అలాగే ప్రభాస్ అభిమానులు కూడా భారీగా తరలివచ్చారు. కాగా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో భాగంగా యాంకర్ సుమ ప్రభాస్ ను కొన్ని ప్రశ్నలు అడిగారు ఇదే క్రమంలో కొంతమంది అభిమానులు ప్రభాస్ ను పెళ్లి చేసుకోవాలంటే ఎలాంటి క్వాలిటీస్ ఉండాలి అంటూ ఒక ప్ల కార్డు పట్టుకుని కనిపించారు. దీనిని చూసిన సుమ వెంటనే ప్రభాస్ దగ్గరకు వెళ్లింది. ' మిమ్మల్ని పెళ్లి చేసుకోవాలంటే ఏదైనా ఒక క్వాలిటీ చెప్పండి' అని ప్రభాస్ ను అడిగింది. దీనికి ప్రభాస్ ' ఆ క్వాలిటీ ఏదో తెలియకనే ఇన్ని రోజులు పెళ్లి చేసుకోకుండా ఉన్నాను' అంటూసమాధానం ఇచ్చారు. దీంతో సుమతో పాటు అతిథులు, ఆడియెన్స్ నవ్వుల్లో మునిగిపోయారు. ప్రస్తుతం పెళ్లి గురించి ప్రభాస్ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.





## ఈ పండ్లతో ఎన్నో అద్భుతాలు..

ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్య ఆహారం చాలా ముఖ్యం. ముఖ్యంగా ప్రకృతి ప్రసాదించిన పండ్లలో మన శరీరానికి కావాల్సిన ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. అయితే ఏ పండు తింటే ఏ రకమైన పోషకం అందుతుందో చాలామందికి తెలియదు. అందుకే మీ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే పోషక పండ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

పాషన్ ఫ్రూట్ (కృష్ణ ఫలం)

సాధారణంగా ప్రోటీన్ అనగానే మనకు మాంసం లేదా పప్పులు గుర్తుకొస్తాయి. కానీ ప్యాషన్ ఫ్రూట్‌లో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీర కణాల మరమ్మత్తుకు, కండరాల పెరుగుదలకు తోడ్పడుతుంది. అంతేకాకుండా ఇందులో ఉండే మెగ్నీషియం ఎముకల బలానికి, మానసిక ప్రశాంతతకు ఎంతో మేలు చేస్తుంది.

పనస పండు

పనస పండులో పొటాషియం నిల్వలు అధికం. ఇది రక్తపోటును నియంత్రించడమే కాకుండా కండరాల కదలికలను మెరుగుపరుస్తూ గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది.

బేరి పండు

ఎముకలు, దంతాలు దృఢంగా ఉండాలంటే కాల్షియం అవసరం. బేరి పండ్లలో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎముకల వ్యాధుల నుండి దూరంగా ఉండవచ్చు.

చెర్రీస్‌జి

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఆక్సీకరణ ఒత్తిడి సర్వసాధారణం. చెర్రీస్‌లో ఉండే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని విషతుల్యాలను తొలగించి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

అరటిపండు

అరటిపండును ఒక సంపూర్ణ ఆహారంగా పరిగణించవచ్చు. ఇందులో సోడియం, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం వంటి ఎలక్ట్రోలైట్లు ఉంటాయి. రోజంతా ఉత్సాహంగా ఉండాలన్నా, శరీరంలో నీటి శాతం సమతుల్యంగా ఉండాలన్నా ప్రతిరోజూ ఒక అరటిపండు తినడం ఉత్తమం.

మందులు మింగడం కంటే ఇలాంటి పోషకాలు నిండిన పండ్లను మన రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. మీ అవసరానికి తగ్గట్టుగా సరైన పండును ఎంచుకోండి, ఆరోగ్యంగా ఉండండి..



## చక్కెరకు బదులు బెల్లం వాడుతున్నారా?

చక్కెర రహిత జీవితం కోసం మీరు బెల్లం ముక్కనో లేదా తేనె చెంచానో వాడుతున్నారా? అయితే ఈ వార్త మీకోసమే! సోషల్ మీడియాలో 'లివర్ డాక్' గా పేరుగాంచిన డాక్టర్ సిరియాక్ అబ్బి ఫిలిప్స్ ఈ సహజ తీపి పదార్థాల వెనుక ఉన్న అసలు నిజాన్ని బయటపెట్టారు. ఇవి కేవలం తెల్ల చక్కెరపై ఉన్న 'నేచురల్' అనే కొత్త ముసుగు మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. వీటి వినియోగంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు భారతీయ పోషకాహార మార్గదర్శకాలు ఏం చెబుతున్నాయో వివరంగా తెలుసుకోండి.

చాలామంది వెల్‌నెస్ ఇన్‌ఫ్లుయెన్సర్లు బెల్లం లేదా తేనెను తెల్ల చక్కెర కంటే మెరుగైనవిగా (6/10 రేటింగ్) ప్రచారం చేస్తుంటారు. కానీ, డాక్టర్ అబ్బి ఫిలిప్స్ దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆయన అభిప్రాయం ప్రకారం, వీటికి 2/10 లేదా 3/10 రేటింగ్ మాత్రమే ఇవ్వాలి. విశ్లేషణలోని ముఖ్యాంశాలు:

పోషకాలు నామమాత్రమే: బ్రౌన్ షుగర్‌లో కాల్షియం, పొటాషియం వంటి ఖనిజాలు ఉంటాయని అంటారు. కానీ, అవి చాలా తక్కువ మోతాదులో ఉంటాయి. ఉదాహరణకు, మన శరీరానికి కావాల్సిన రోజువారీ ఐరన్‌లో కేవలం 1 శాతం పొందాలంటే 5 చెంచాల బ్రౌన్ షుగర్ తినాలి. ఆ కొద్దిపాటి ఖనిజం కోసం అంత చక్కెర తింటే శరీరానికి జరిగే నష్టమే ఎక్కువ.

లివర్, పాంక్రియాస్: మీ లోపలి అవయవాలకు గ్లూకోజ్ ఎక్కడి నుంచి వస్తుందనే దానితో సంబంధం లేదు. తేనె లేదా బెల్లం తిన్నా అవి రక్తంలో ఇన్సులిన్‌ను పెంచుతాయి. ఇవి కూడా గ్లూకోజ్ మరియు ఫ్రక్టోజ్‌ల మిశ్రమమే.

స్టీవియాపై హెచ్చరిక: షుగర్ ఫ్రీ ప్లాంట్ అయిన 'స్టీవియా' గురించి కూడా డాక్టర్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2023 మార్గదర్శకాల ప్రకారం, బరువు తగ్గడానికి స్టీవియా వంటి నాన్-షుగర్ స్వీటెనర్లను వాడకూడదని సూచించారు. ఇది బీపీ మరియు డయాబెటిస్ మందులతో రియాక్ట్ అయ్యే ప్రమాదం ఉంది.

రోజుకు ఎంత చక్కెర తీసుకోవచ్చు? ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇతర సంస్థల ప్రకారం:

పురుషులు: రోజుకు గరిష్టంగా 36 గ్రాములు (9 చెంచాలు).

స్త్రీలు: రోజుకు గరిష్టంగా 25 గ్రాములు (6 చెంచాలు). ఇందులో మీరు తినే తెల్ల చక్కెర, బెల్లం, తేనె అన్నీ కలిపి లెక్కించాల్సి ఉంటుంది.

గమనిక: ఈ సమాచారం కేవలం సామాన్య అవగాహన కోసం మాత్రమే అందించబడింది. దీనిని వృత్తిపరమైన వైద్య సలహాకు ప్రత్యామ్నాయంగా భావించకూడదు. ముఖ్యంగా డయాబెటిస్ (మధుమేహం) లేదా కాలేయ సమస్యలు ఉన్నవారు తీపి పదార్థాల వాడకం విషయంలో తమ వ్యక్తిగత వైద్యుడిని సంప్రదించి నిర్ణయం తీసుకోవడం శ్రేయస్కరం.

## కోహ్లీనే దాటేశారు..

ప్రస్తుతం దేశవాళీ క్రికెట్‌లో విజయ్ హజారే ట్రోఫీ మంటలు పుట్టిస్తోంది. టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లీ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 208 పరుగులు (131, 77) చేసి ఫామ్‌లోకి వచ్చినప్పటికీ, ఐదుగురు కుర్రాళ్లు మాత్రం ఆయన కంటే వేగంగా పరుగుల వరద పారిస్తున్నారు. కోహ్లీ రికార్డులను కూడా దాటేసి, పరుగుల వేటలో అగ్రస్థానంలో దూసుకుపోతున్న ఆ పంచ పాండవులు ఎవరో చూద్దాం.

1. దేవదత్ పడిక్కల్ (కర్ణాటక): కర్ణాటక ఓపెనర్ దేవదత్ పడిక్కల్ ప్రస్తుతం బీస్ట్ మోడ్?లో ఉన్నాడు. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ రెండు సెంచరీలు బాదిన పడిక్కల్, ఏకంగా 271 పరుగులతో టేబుల్ టాప్‌లో ఉన్నాడు. ఇతని సగటు 135.50 కాగా, స్ట్రైక్ రేట్ 106గా ఉంది. 22 ఫోర్లు, 10 సిక్సర్లతో ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపిస్తున్నాడు.

2. ధ్రువ్ షోరే (విదర్భ): విదర్భ బ్యాటర్ ధ్రువ్ షోరే రన్ మిషన్?లా మారిపోయాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ రెండు సెంచరీలు బాది 245 పరుగులతో రెండో స్థానంలో నిలిచాడు. ఇతని సగటు 245 కావడం విశేషం (ఒక ఇన్నింగ్స్‌లో నాటౌట్). 27 ఫోర్లు, 6 సిక్సర్లతో షోరే విదర్భకు వెన్నెముకలా నిలుస్తున్నాడు.

3. సమర్ గజ్జర్ (సౌరాష్ట్ర): సౌరాష్ట్రకు చెందిన సమర్ గజ్జర్ రెండు మ్యాచ్‌ల్లో 215 పరుగులు చేసి మూడో స్థానంలో ఉన్నాడు. ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ బాదిన ఇతని బెస్ట్ స్కోరు 132 (నాటౌట్). నిలకడగా ఆడుతూ సౌరాష్ట్ర విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు.

4. ఆర్యన్ జుయల్ (ఉత్తరప్రదేశ్): యూపీ వికెట్ కీపర్ బ్యాటర్ ఆర్యన్ జుయల్ తన బ్యాటింగ్ పవర్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. రెండు మ్యాచ్‌ల్లో 214 పరుగులు జోడించి నాలుగో స్థానంలో నిలిచాడు. ఇతను కూడా ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ బాదాడు. 16 ఫోర్లు, 9 సిక్సర్లతో బౌండరీల వర్షం కురిపిస్తున్నాడు.

5. స్వస్తిక్ పీపీ సమల్ (ఒడిశా): ఒడిశా బ్యాటర్ స్వస్తిక్ సమల్ తొలి మ్యాచ్‌లోనే డబుల్ సెంచరీ బాది రికార్డు సృష్టించాడు. రెండో మ్యాచ్‌లో డకౌట్ అయినప్పటికీ, తొలి మ్యాచ్ పరుగుల పుణ్యమా అని 212 పరుగులతో ఐదో స్థానంలో ఉన్నాడు. ఏది ఏమైనా కోహ్లీ 208 పరుగుల మార్కును ఈ ఐదుగురు యువ ఆటగాళ్లు అధిగమించడం విశేషం.



## స్కూల్‌కి వెళ్లే వయసులో సెంచరీల మీద సెంచరీలు..

ప్రస్తుతం భారత క్రికెట్‌లో ఎక్కడ చూసినా ఒకే పేరు మారుమోగుతోంది.. ఆ పేరే వైభవ్ సూర్యవంశీ. కేవలం 14 ఏళ్ల వయసులోనే దిగ్గజాలను తలదన్నేలా రికార్డులను తిరగరాస్తున్న ఈ బీహార్ కుర్రాడు, టీమ్ ఇండియాకు దొరికిన ఒక అద్భుతమైన వజ్రం. 2025 సీజన్‌లో దేశవాళీ క్రికెట్ నుంచి ఐపీఎల్ వరకు ఈ లిటిల్ మాస్టర్ సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు. అయితే, ఇంత చిన్న వయసులో అతనిపై పెడుతున్న అంచనాలు, ఒత్తిడి అతని కెరీర్‌కు మేలు చేస్తాయా? లేక శాపంగా మారుతాయా? అనే చర్చ ఇప్పుడు మొదలైంది.

వైభవ్ సూర్యవంశీ ప్రదర్శన చూస్తుంటే ఒక తరం నుంచి మరో తరానికి అరుదుగా వచ్చే ఆటగాడనిపిస్తుంది. ఈ ఏడాది అతను సాధించిన విజయాలు అమోఘం.

విజయ్ హజారే ట్రోఫీ (2025): అరుణాచల్ ప్రదేశ్‌పై కేవలం 84 బంతుల్లోనే 190 పరుగులు చేసి ప్రపంచ క్రికెట్‌ను ఆశ్చర్యపరిచాడు. కేవలం 36 బంతుల్లోనే సెంచరీ మార్కును అందుకున్నాడు.

సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ: మహారాష్ట్రపై 108 పరుగులు (61 బంతుల్లో) చేసి, ఈ టోర్నీలో సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడు.

అండర్-19 ఆసియా కప్: ఈ టోర్నీలో యూఏఈపై 171 పరుగులు బాదడమే కాకుండా, మొత్తం 261 పరుగులతో భారత్‌కు వెన్నెముకగా నిలిచాడు.

ఐపీఎల్ 2025: రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతూ గుజరాత్ టైటాన్స్‌పై 101 (38 బంతుల్లో) పరుగులు చేసి, ఐపీఎల్‌లో సెంచరీ బాదిన అత్యంత పిన్న వయస్కుడిగా నిలిచాడు.

అతి పిన్న వయసులోనే మిలియనీర్

2025 ఐపీఎల్ మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ ఈ కుర్రాడిని రూ.1.1 కోట్లకు కొనుగోలు చేసింది. ఐపీఎల్ చరిత్రలోనే కాంట్రాక్ట్ పొందిన అత్యంత పిన్న వయస్కుడు వైభవే. రాహుల్ ద్రవిడ్ వంటి దిగ్గజాల పర్యవేక్షణలో మెరుగుపడుతున్న ఈ కుర్రాడు, తన తొలి మ్యాచ్‌లోనే మొదటి బంతికే సిక్స్ కొట్టి తన ఫియర్ లెస్ ఆటతీరును ప్రపంచానికి చాటాడు.

అంచనాల ఒత్తిడి భయం

ప్రతి మ్యాచ్‌లోనూ సెంచరీ బాదుతున్నాడంటే, వైభవ్‌పై అభిమానులకు, మీడియాకు అంచనాలు పెరిగిపోవడం సహజం. సచిన్ టెండూల్కర్, ఇషాన్ కిషన్ వంటి స్టార్లతో పోలికలు ఇప్పటికే మొదలయ్యాయి. అయితే, కేవలం 14 ఏళ్ల వయసులోనే ఇంతటి భారీ అంచనాలను మోయడం కత్తి మీద సాము వంటిదే. ఒకవేళ కొన్ని మ్యాచుల్లో విఫలమైతే వచ్చే విమర్శలు ఆ పసి హృదయాన్ని దెబ్బతీసే అవకాశం ఉంది. మాజీ క్రికెటర్లు సైతం.. "అతనిపై ఒత్తిడి తగ్గించండి, అతని ఆటను అతన్ని ఆడనివ్వండి" అని సూచిస్తున్నారు. సచిన్ తర్వాత ఆ స్థాయి టాలెంట్ ఉన్న ఆటగాడిగా వైభవ్‌ను అభివర్ణిస్తున్నా, అతనికి తగినంత సమయం, స్వేచ్ఛ ఇవ్వాల్సిన అవసరం ఉంది.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com